870) కాంభోజి

ప॥ తమ్ములాల అన్నలాల తల్లులాల నే । నెమ్మనపు హరి బాసి నిలువలేనికను ॥

చ॥ కొమ్మలాల మరుకోట కొమ్మలాల వో- । యమ్మలాల తొలరె నా యక్కలాల ।
తమ్మిరేకు కన్నుల యాతని బాసినే । నుమ్మల సొమ్మల చేత నుండలేనికను ॥

చ॥ చెలులాల కలికి తొయ్యలులాల వో- । యెల జవ్వనముల మోహినులాల ।
చెలువంపు హరి దలచిన నాకు నే- । నులుకు కన్నీరు ఆపకుండలేనికను ॥

చ॥ బోటులాల జవ్వనపు మేటులాల వో- । గాటపు తురుముల చీకటులాల ।
వాటమైన వేంకటేశ్వరు బాసి నే- । నాటదాననై జన్మమందలేనికను ॥